మొక్కలు-ఆర్థిక ప్రాముఖ్యత

1. గడ్డి మొక్కల వంశానికి చెందిన మొక్కలు?

జ. ధాన్యాలు, తృణ ధాన్యాలు

2. అపరాలు అని వేటినంటారు?

జ. పప్పుధాన్యాలు

3. అపరాల్లో ఎక్కువగా ఉండే పోషక పదార్థం ?

జ. మాంసకృత్తులు

4. మొక్కలు అధికంగా తయారు చేసిన ఆహారం నిల్వ చేసిన విత్తనాలను ఏమంటారు?

జ. గింజలు

5. ప్రస్తుతం పండించే గోధుమ మొక్కల పూర్వీకులు?

జ. వన్యజాతి గోధుమ మొక్కలు

6. అడవి గోధుమ రకాలకు ఉదాహరణ?

జ. ట్రిటికమ్ మోనోకోకమ్, ట్రిటికమ్ డైకోకమ్

7. రొట్టెలు తయారు చేసే గోధుమ రకం?

జ. ట్రిటికమ్ ఎస్టీవమ్

8. పరిశ్రమల్లో గోధుమ పిండిని దేన్ని తయారు చేయడానికి ఉపయోగిస్తారు?

జ. ఆల్కహాల్

9. పరిశ్రమల్లో ప్యాకింగ్ అట్టగాను, గృహ నిర్మాణాల్లో ఉపయోగపడే బోర్డుల తయారీలో ఉపయోగించే గోధుమలోని భాగం?

జ. గోధుమ గడ్డి

10. వరి శాస్త్రీయ నామం?

జ. వరైజా సట్టైవా

11. బట్టల ఇస్త్రీ, కాలికో ముద్రణలోనూ ఉపయోగపడేది?

జ. బియ్యపు పిండి

12. స్థానికంగా పండించే వరి రకాలు ఏవి?

జ. హంస, ఫల్గుణ, జయ, మసూరి, రావి, బాసుమతి

13. మొక్కజొన్న శాస్త్రీయ నామం?

జ. జియామేస్

14. ఆల్కహాల్, ప్లాస్టిక్, గ్లూకోజ్, రేయాన్, కాగితం పరిశ్రమల్లో ముడిపదార్థంగా ఉపయోగించేది?

జ. మొక్కజొన్న

15. చిన్న గింజలతో కూడిన ఏకవార్షిక గడ్డి జాతి మొక్కలనేమంటారు?

జ. చిరు ధాన్యాలు

16. చిరు ధాన్యాలకు ఉదాహరణ ?

జ. జొన్న, సజ్జ, రాగులు

17. వర్షం తక్కువగా, నీటి ఎద్దడి ఉన్న పొడినేలలోనూ పండేవి?

జ. చిరు ధాన్యాలు

18. శాఖాహారులకు కావాల్సిన మాంసకృత్తులు వేటినుంచి లభిస్తాయి?

జ. పప్పుధాన్యాలు లేదా అపరాలు

19. శరీర పెరుగుదలకు , శరీర నిర్మాణానికి అవసరమైన పోషకాలు?

జ. మాంసకృత్తులు

20. అపరాలకు ఉదాహరణ?

జ. పెసలు,మినుములు, కందులు

21. నూనె గింజల నుంచి నూనెను తీయగా మిగిలిన పిండిని వేటిగా ఉపయోగిస్తారు?

జ. పశువుల మేతగా

22. సువాసన నూనెలకు ఉదాహరణ?

జ. నిమ్మ, లావెండరు, కర్పూరం

23. ఏ మొక్క గింజల నుంచి తీసిన నూనెను సూక్ష్మజీవి నాశకంగా వాడతారు?

జ. వేపగింజలు

24. ఎక్కువ శాతం పాలీ అన్‌సాట్యురేటెడ్ ఫాటీ ఆమ్లాలు కలిగి ఉండే నూనె గింజలనిచ్చే మొక్క?

జ. పొద్దు తిరుగుడు(సన్ ఫ్లవర్)

25. శిలాజ ఇంధనాలు ?

జ. బొగ్గు, పెట్రోలియం

26. కలపనిచ్చే మొక్కలు ?

జ. ఇండియన్ రోజ్‌వుడ్, సాలు, టేకు, వేప

27. ఇండియన్ రోజ్‌వుడ్ శాస్త్రీయ నామం?

జ. డాల్‌బర్జియా లాటిఫోలియా

28. సాలు మొక్క శాస్త్రీయ నామం?

జ. షోరియా రొబస్టా

29. టేకు మొక్క శాస్త్రీయ నామం?

జ. టెక్టోనియా గ్రాండిస్

30. వేప శాస్త్రీయ నామం?

జ. అజాడిరక్ట ఇండికా

31. మొక్కలు ఉత్పత్తి చేసే సన్నటి, పొడవాటి కేశాల వంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. నార లేదా పీచు

32. నార ప్రధానంగా వేటి నుంచి లభిస్తుంది?

జ. పత్తి, గోగు, జనుము మొక్కల నుంచి

33. కిత్తనార, కొబ్బరి, తాటి చెట్ల నుంచి లభించేది?

జ. నార లేదా పీచు

34. గోగు మొక్క శాస్త్రీయ నామం?

జ. హైబిస్కస్ కెనబినస్

35. జనుము శాస్త్రీయ నామం?

జ. క్రొటలేరియా జన్సియా

36. కొబ్బరి చెట్టు శాస్త్రీయ నామం?

జ. కోకాస్ న్యూసిఫెర

37. ప్రపంచంలో అతి పురాతనమైన, చౌక నార ?

జ. పత్తి నార

38. మన దేశంలో పత్తినార ఎప్పటి నుంచి ఉపయోగంలో ఉంది?

జ. క్రీ.పూ. 1800 నుంచి

39. పత్తి మొక్క ఏ జాతికి చెందింది?

జ. గాసిపియం

40. తెరచాపలకు, చాపలకు ఉపయోగించే నార?

జ. జనపనార

41. ఫలాల నుంచి నార లభించే మొక్కకు ఉదాహరణ?

జ. కొబ్బరి మొక్క

42. చిరు ధాన్యాలకు ఉదాహరణ?

జ. జొన్నలు, సజ్జలు, రాగులు

43. జొన్నలు శాస్త్రీయ నామం?

జ. సోర్గం వల్గేర్

44. సజ్జల శాస్త్రీయ నామం?

జ. పెన్నిసిటం టైఫాయిడం

45. రాగులు శాస్త్రీయ నామం?

జ. ఎల్యుసిన్ కొరకానా

46. పెసలు శాస్త్రీయ నామం?

జ. ఫేసియోలస్ అరియస్

47. మినుములు శాస్త్రీయ నామం?

జ. ఫేసియోలస్ మంగో

48. కందులు శాస్త్రీయ నామం?

జ. కజనస్ కజన్

49. వేరుశనగ శాస్త్రీయ నామం?

జ. అరాకిస్ హైపోజియా

50. పామ్ మొక్క శాస్త్రీయ నామం?

జ. ఇలుసిన్ గైనన్‌సిస్

51. నువ్వులు శాస్త్రీయ నామం?

జ. నిసామమ్ ఇండికమ్

52. సన్‌ఫ్లవర్ శాస్త్రీయ నామం?

జ. హీలియాంథస్ ఆన్యువస్

53. మనదేశంలో మొక్కల నుంచి వచ్చే పదార్థాలతో రోగాలు నయం చేసే విధానాన్ని ఏమంటారు?

జ. ఆయుర్వేద వైద్య విధానం

54. మలేరియా వ్యాధి నివారణలో వాడే ఔషదం?

జ. క్వినైన్

55. క్వినైన్ ఔషదం ఏ మొక్క నుంచి లభిస్తుంది?

జ. సింకోనా అఫిసినాలిస్

56. అట్రోవిన్ ఔషదం లభించే మొక్క?

జ. అట్రోపా బెల్లడొన

57. అట్రోపా బెల్లడొన సాధారణ నామం?

జ. డెడ్లీనైట్ షేడ్

58. గుండె రోగాలు నయం చేసే డిజిటాలిన్ ఔషదం లభించే మొక్క ?

జ. డిజిలాటిస్

59. డిజిటాలిస్ మొక్క సాధారణ నామం?

జ. పాక్స్‌గ్లవ్

60. పాయిజన్ నట్ మొక్క శాస్త్రీయనామం?

జ. నక్స్ వామిక

61. నక్స్ వామిక నుంచి లభించే ఔషదం ?

జ. బ్రూసిన్

62. జీర్ణాశయ, నరాల సబంధ వ్యాధుల్లో వాడే ఔషధం ?

జ. బ్రూసిన్

63. మార్ఫిన్ ఔషదం లభించే నల్లమందు మొక్క శాస్త్రీయనామం?

జ. పపావర్ సోమ్ని ఫెరమ్

64. థార్న్ ఏపిల్ అని ఏ మొక్కనంటారు?

జ. దతురా స్ట్రమోనియం

65. చర్మవ్యాధి, చెవిపోటును నయం చేయడానికి వాడే కేంపర్ ఔషదం లభించే మొక్క ?

జ. తులసి

66. తులసి మొక్క శాస్త్రీయ ?

జ. ఆసిమమ్ సాంక్టమ్

67. నిద్రను కలుగజేసే ఔషదం?

జ. మార్ఫిన్

68. కంటి పరీక్షలో ఉపయోగించే ఔషదం?

జ. అట్రోవిన్

69. వరి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

జ. 2వ స్థానం

70. గ్రేట్ మిల్లెట్ అని ఏ మొక్కనంటారు?

జ. జొన్న

71. అపరాలు ఏ కుంటుంబానికి చెందినవి?

జ. ఫాబేసీ

72. Sun Hemp మొక్క అని దేనినంటారు?

జ. క్రొటలేరియా జన్షియా

73. అధిక రక్తపోటుకు వాడే మందు దేని నుంచి లభిస్తుంది?

జ. రావుల్ఫియా సర్పంటైనా

74. పెరల్ మిల్లెట్ అని ఏ మొక్కనంటారు?

జ. సజ్జ

75. ''ది ప్రైడ్ ఫ్రూట్ ఆఫ్ ఇండియా'' అని ఏ ఫలాన్ని అంటారు?

జ. మామిడి.